నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 2 డిసెంబర్ 2024 14 పేజీలు

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తాం..

- పెండింగ్ ప్రాజెక్టుల త్వరలోనే పూర్తి చేస్తాం..
- పది నెలల కాలంలో 50వేల ఉద్యోగాల భర్తీ..
- లక్ష మందితో డిసెంబర్ 4న యువ వికాసం బహిరంగ సభ
- రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు,సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ (మిగతా 2లో)

## ఉన్నత లక్ష్యంను...
# ఎంచుకొని విద్యను అభ్యసించాలి

- తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి
- ఇల్లంతకుంట, గాలిపల్లిలో రెసిడెన్షియల్ విద్యాలయాల పరిశీలన



**సూర్య. ఇల్లంతకుంట. 0**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టం తో విద్యను అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.ఆదివారం ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహం, ఇల్లంతకుంటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



గాలిపల్లి, ఇల్లంతకుంటలో ముందుగా హాస్టల్ ఆవరణ, పరిసరాలు, అనంతరం వసతి గదులు, కిచెన్, స్టోర్ రూంలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు పరిశీలించారు. అనంతరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులతో ఆకునూరి (మిగతా 2లో)

## డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



- తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో "జయ జయహే ప్రజా పాలన" సాంస్కృతిక కార్యక్రమాలు.
- ప్రజలు ,యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, ఛైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జయ జయహే ప్రజా పాలన సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించడం జరుగు (మిగతా 2లో)

## జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

- జిల్లా కలెక్టర్ సర్వే పై ప్రతి రోజూ పర్యవేక్షణ
- ఇప్పటి వరకు 3,34,227 కుటుంబాల్లో పూర్తయిన సర్వే
- సర్వే వివరాలను వెల్లడించిన అదనపు కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర, సామజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న దని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు(మిగతా 2లో)



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ ఎన్కౌంటర్..

- ఎనిమిది మంది మావోయిస్టు లు మృతి...
- పి. ఎల్. జి. ఏ వారోత్సవాల నేపథ్యంలో..
- మావోయిస్టులకు ఎదురు దెబ్బ..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోని అడవులను నిత్యం పోలీస్ బలగాలు జల్లెడ పడుతుండడంతో చాలా కాలంగా తెలంగాణలో మావోయిస్టుల అలజడి లేకుండా పోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టుల ను ఏరు వేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం వేకువ జామున ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ తో ఒక్కసారిగా సరిహద్దు రాష్ట్రాల పోలీసులతోపాటు తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు ఆయన అన్నను పోలీస్ ఇన్ఫార్మర్ల నేపంతో మావోయి స్టులు నరికి చంపారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.ఈ క్రమంలో ఆదివారం ములుగు జిల్లా ఏటూరు నాగారం లోని చల్పాక అటవీ ప్రాంతంలో యాంటీ మావోయిస్టు స్క్వాడ్, గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో మావోయిస్టు కీలక నేత ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రితోపాటు మరో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. ఈ ఎన్కౌంటర్ మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు.ప్రజా విముక్తి గరిల్లా సైన్యం ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు పి.ఎల్.జి.ఏ వార్షికోత్సవాలు (మిగతా 2లో)

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు.గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బ తిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు.అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సమన్వయముతో సమగ్ర సర్వే విజయవంతంగా కొనసాగేందుకు సంపూర్ణ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇండ్లల్లోనూ సమగ్ర సర్వే చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి రోజు ఈ సర్వే పై పర్యవేక్షసున్నారని తెలిపారు.మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు.దాదాపు ఇరవై రోజులకు పైగా అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని, అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో 2864 మంది ఎన్యుమరేటర్లు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,34,227 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కొత్తపల్లి, హుజురాబాద్ చొప్పదండి, జమ్మికుంట పట్టణాల్లో 1,21,320 కుటుంబాల్లో సర్వే చేశారని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాల్లో 15 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 2,12,957 కుటుంబాల్లో సర్వే పూర్తి అయిందని వెల్లడించారు. ఈ సర్వేలో 287 పర్యవేక్షకులు, 20 మంది స్పెషల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియ లో పాల్గొంటున్నారని తెలిపారు.గ్రామాలు, వార్డుల్లో సేకరించిన సర్వే వివరాలను నమోదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వేకు సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన సిబ్బందిని సైతం ఆన్లైన్ ప్రక్రియ లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను పారదర్శకత తోపాటు గోప్యతతో నమోదు చేస్తున్నామని అన్నారు .జిల్లా యంత్రాంగం అంతా ఈ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సర్వే నివేదిక సమర్పిస్తామని అడిషనల్ కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేస్తాను

## - మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి




ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారందరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఆదివారం కరీంనగర్ నగరంలో TSUTF జిల్లా మహాసభలో ముఖ్య అథిదిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ TSUTF సభ్యులు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అలాగే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉన్నారని మీరందరూ నాకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మీరు మీ ఉద్యమ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం పనిచేస్తాను.నేను మీ టీచర్స్ కుటుంబ సభ్యుడినే అని మా కుటుంబంలో కూడ చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని అందుకే మీకు ఉన్న సమస్యలు నాకు తెలుసని వారు అన్నారు.ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వారు కేవలం వాళ్ళ సంస్థల అభివృద్ధి కోసం పనిచేస్తారని కానీ నేన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వ్యవస్థ బాగుకోసం పని చేస్తానని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.అందుకే ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల నియోజక వర్గం నుండి ఎమ్మెల్సీగా బరిలో దిగు తున్నాను అని వారు అన్నారు.ఇంతకు ముందు ఈ నియోజకవర్గం నుండి గెలిచిన వారు నిరుద్యోగుల పట్టభద్రు ల సమస్యల పట్ల శాసనమండలిలో ఎప్పుడూ కూడ ప్రస్తావన తీసుకు నా ముప్పై సంవత్సరాల రాజకీయ జీవితం లో నాకు మీ సమస్యల పట్ల అవగాహన ఉందని నన్ను గెలిపిస్తే కచ్చితంగా మీకు ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు.ఓట్లు నమోదు కోసం మరొకసారి ఎలక్షన్ కమీషన్ అవకాశం ఇచ్చారని నమోదు చేసుకొని వారు ఈ నెల తొమ్మిది తారీకు వరకు నమోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ కోరారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ ఎన్కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

జరుపు కోవాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఓవైపు వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ ఎన్కౌంటర్ తో సరిహద్దు రాష్ట్రాల దండకారణ్యంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు లు కురుసం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు, మసకి దేవల్ అలియాస్ కరుణాకర్, మసకి జమున, జై సింగ్, కిషోర్, కామేష్ లుగా గుర్తించారు.సంఘటన స్థలం నుండి పోలీసులు AK 47,తోపాటు తూటాలు, డిటోనేటర్, మందుగుండు సామాగ్రి, విప్లవ సాహిత్యం, కిట్‌బ్యాగు తదితర సామగ్రిని స్వాధీన పరుచుకున్నారు. ఎన్కౌంటర్ తో అప్రమత్తమైన పోలీసులు అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేస్తూ, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.

# ఉన్నత లక్ష్యంను ఎంచుకొని విద్యను అభ్యసించాలి

(మొదటి పేజీ తరువాయి)

మురళి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పేర్కొన్నారు.వారి వెంట డీఈఓ రమేష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్, అధికారులు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి కళా బృందం సారథ్యంలో సిరిసిల్ల ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రం లో డిసెంబర్ 4న సాయంత్రం 6 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతారని, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేత్రదానం మహాదానం - అమ్మ చూపు సజీవం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన నేత్రదాత..... వివరాల్లోకి వెళితే వెల్ది సుభద్ర (90)కరీంనగర్ జిల్లాలోని ఎల్ ఎం డి కాలనీలో ఉంటున్న ఆమే శనివారం సాయంత్రం మృతి చెందారు. వారికి సదాశయ ఫౌండేషన్ ఎనిమిదవ కాలనీ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవితలు అవగాహన కల్పించగా వారి కుటుంబ సభ్యులు కొడుకులు కోడళ్ళు వెల్ది ఆంజనేయులు ,నిర్మల అనంతరాములు ,పద్మలత ,రాజు శారద .కూతుళ్లు ,అల్లుళ్లు అనంతలక్ష్మి ,సిరిపురం వీరయ్య. వేదశ్రీ ,నల్ల దామోదర్ లు నేత్రదానం



చేశారు. అమ్మ నేత్రాలు టెక్నీషియన్ సతీష్ సేకరించి హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కు పంపించడం జరిగింది. అంత బాధలో కూడా సమాజ హితం కోరుకొని ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన కుటుంబ సభ్యులను, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సలహాదారు నూక రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మాదిగల, ఉప కులాల సన్నాహక సమావేశం

సూర్య, హుజురాబాద్

మాదిగల, ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ లో సన్నాహక సమావేశం జరిగింది. త్వరలో జరగనున్న మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం చర్చించారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, నాయకులు పోచంపల్లి సహదేవ్, మట్టెడ ప్రకాష్, ఎర్ర రాజు, మోర సతీష్, వేల్పుల ప్రభాకర్, మిడిదొడ్డి సుధాకర్, అంబాల రవీందర్, ఐలయ్య, ఇమ్మడి పవిత్రన్, తిప్పారపు భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబి రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిం చడం అభినందనీయం అని అన్నారు. పేదలకు





ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఏదైనా అనారోగ్యంతో ఇబ్బంది తలెత్తితే మెరుగైన వైద్యం కొరకు ఎల్ సి మంజూరు చేయించి బాధితులకు అందజే యడం జరుగుతుందని పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ ఆసుపత్రికి ఇటీవల భూమి పూజ చేసుకోవడం జరిగిందని మరో ఆరు నెలల్లో ఆసుపత్రి పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రానికి అంబులెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనలో భాగంగా రుద్రంగి మండల కేంద్రం లో 42 కోట్లతో ఏటీసీ సెంటర్‌ను శంకుస్థాపన చేశారన్నారు. ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో విద్యా ర్థుల భవిష్యత్తుకు ఎంతో తోడ్పాటు ఉంటుంద న్నారు. మండల కేంద్రంలో 62 లక్షలతో కల్వర్టు నిర్మాణం, 1కోటి 50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. రాజకీయా లకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. మండలా భివృద్ధిలో ప్రజలు రాజకీయ నాయకులు భాగ స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్, నాయకులు గడ్డం శ్రీని వాస్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, సూర యాద య్య, తర్రె లింగం, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగరాజం, తో పాటు డాక్టర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

## - మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి, ఎస్పీ రాహుల్ హెగ్డే - కురుమలు రాజకీయంగా ఎదగాలి

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమ

**సూర్య,ఇల్లంతకుంట**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ ఎస్పీ రాహుల్ హెగ్డే లు అన్నారు. ఆదివారం మండలం లోని పొత్తూరు గ్రామంలో కురుమ సంఘం ఆవరణలో జిల్లా కురుమ సంఘం విద్య కమిటీ అధ్యక్షులు, న్యాయవాది విగ్రహాదాత పోలే శ్రీనివాస్ నిర్మించిన దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానకొండూరు ఎమ్మెల్యే డా. కావ్వంపెల్లి సత్యనారాయణ, గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్ ఎస్పీ రాహుల్ హెగ్డే, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమ, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం, చందుర్తి మాజీ జడ్ పి టి సి కుమార్, ఇల్లంతకుంట మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్ లు కలిసి హాజరయ్యారు.



అనంతరం పకృతి రీసార్ట్స్ నిర్మించి ఏర్పాటు K పోతూరులో దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్క రణ మరియు శ్రీ ప్రకృతి రిసార్ట్స్‌ను ప్రారంభి ంచారు. తోలుత అతిథులకు ఒగ్గు కళాకారుల బృందం డోలు సప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలు అన్నీ రంగాల్లో రానిస్తున్నట్లు రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేసే పదవులు పొందేలా చైతన్యంగా ఉండాల న్నారు. కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దొడ్డి కొమురయ్య విగ్రహ దాత పోలే శ్రీనివాస్ ను అభిందించారు. గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే, ఎస్పీ, రాష్ట్ర కురుమ సంఘ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను శాలువలు,మెమొంట్‌లను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి,సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జిల్లాల కురుమ సంఘాల అధ్యక్షులు,మండల సంఘం నాయకులు ఐలయ్య,గ్రామ కురుమ సంఘము అధ్యక్షులు, కార్య వర్గ సభ్యులు రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పోతూర్ గ్రామస్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



### మహిళలు ఉచిత కర్ర సాము శిక్షణను, సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉచిత కర్ర సాము శిక్షణ అందిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ కే.తిరుమల తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 180 కర్ర సాములో శిక్షణ అందించినట్లు తెలిపారు. మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతు మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందిం చేందుకు ఆత్మరక్షణ విద్యగా వర్కింగ్ ఉమెన్స్ కోసం ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు,ప్రస్తుతం 40 మందికి శిక్షణ కొనసాగుతున్నదని,కొత్త బ్యాచ్ వచ్చే ఆదివారం ప్రారంభమవుతుందని తెలిపారు. కావున ఆసక్తి కల్గిన బాలికలు,మహిళలు 12 సంవత్సరాల వయస్సు నుండి 50 సంవత్సరాల వయస్సు వరకు చేరవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ర సాము సాధన చేస్తున్న మహిళలు కె.తిరుమల,కౌసల్య,లహరి,తంపుల గీత పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

**సూర్య వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భూక్య బన్నాజి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తివుతున్న సంద ర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విజయోత్సవాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో అన్ని పాఠశాలల నుండి దాదాపు 80 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భూక్య బన్నాజి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయ బృందం బొజ్జ కృష్ణ, హరికృష్ణ, రవీందర్, పిడీ హమీద్, కోడం రాధిక, పట్టణ సీఆర్పీలు ఆకుల శ్రీనివాస్, నగేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### 32వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం ఇందిరానగర్‌లోని 32 వ వార్డులో వార్డు కౌన్సిలర్ సీమ బేగం - అక్రమ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ వర్షా కంటి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ ఉచిత వైద్య శిబిరంలో దగ్గర చూపు,దూరపు చూపు, తలనొప్పి,మెడల నొప్పుల తోపాటు మోతి బిందు తదితర అన్ని రకాల కంటి జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు లు, కంటి అద్దాలు అందజేశారు అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయించనున్నట్లు కౌన్సిలర్ సీమా బేగం అక్రమ్ తెలి పారు. వైద్య శిబిరంలో కౌన్సిలర్ సీమ బేగం-అక్రమ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోసికే అనీల్, బేతి కరుణాకర్, వంగ కుమార్, నక్క భూపతి, వార్డ్ ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### బియ్యం వితరణ

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ గ్రామ పంచాయతీ కార్మికురాలు బడుగు లచ్చవ్వ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందినది.మృతి చెం దిన బడుగు లచ్చవ్వ కుటుంబా న్ని ముస్తాబాద్ మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో కాంగ్రెస్ నేతలు ఆ కుటు ంబాన్ని పరామర్శించి,50కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్య క్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఉచ్చిడీ బాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు రంజాన్ నరేష్,మిరుదొడ్డి భాను,శీల ప్రశాంత్, దాప మహేష్,తలారి నర్సయ్య,మచ్చ కొండయ్య,ముక్క నరసింహులు,నల్ల బాలేల్లు,బాబు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సి.యం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన ఇరువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ముఖ్య మంత్రి సహా యానిది చెక్కులను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాక ల ఎల్లయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల పరిశరాములు, బి ఆర్ ఎస్ నాయకులు గొల్లపల్లి పరశు రాములు, ఎండి సమీర్, నాగం ఐలయ్య, కోరే దేవయ్య, పెద్ది మల్లయ్య, నాగం సంతోష్, నాగం పరశురాములు, అయోధ్య పరశురాములు, నాగం లింబయ్య, మద్దిరాల భరత్, నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

### గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

**సూర్య బోయినపల్లి.**

బోయినపల్లి మండలం మర్ల పేట గ్రామ శివారులో గంజాయి అమ్ముతు న్నారని సమాచారం రాగా బోయిన్పల్లి పోలీస్, సిసిఎస్ సిరిసిల్ల ఆధ్వర్యం లో రెక్కి నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు 21 గ్రాముల గంజాయితో పట్టు బడ్డారు. అట్టి వ్యక్తులను ఇద్దరు పంచుల సమక్షంలో విచారించగా వారు సిరిసిల్లలో గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయి కొనుక్కొని గంగాధర చుట్టుపక్కల ఫ్యాక్టరీలలోని వ్యక్తులకు అమ్మడానికి వచ్చినామని తెలిపినారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 21 గ్రాముల గంజా యిని పంచుల సమక్షంలో సీజ్ చేసి పిఎస్‌కు తీసుకువచ్చి అట్టి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బోయినపల్లి ఎస్ ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

### ఏఎంసి వైస్ చైర్మన్ కనికరపు రాకేష్‌కు సన్మానం

**సూర్య వేములవాడ**



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్‌గా నూతనంగా నియామ కమైన కనికరపు రాకేష్‌ను ఆదివారం పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర మేదరి సంఘం అధ్యక్షులు కనికరపు దేవయ్య, ప్రధాన కార్యదర్శి కనికరపు వెంకటేశం, ఉపాధ్యక్షులు కనికరపు అరవింద్, కోశాధికారి కనికరపు తిరుపతి, ప్రచార కార్యదర్శి కనికరపు అనిల్, కనికరపు రాజనర్సు, కనికరపు రాజయ్య, గుల్ల రాజయ్య, కనికరపు లచ్చయ్య, కనికరపు రవి, కనికరపు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి

## - టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సిని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా వెంటనే ప్రకటించి అమలు పరచాలని, టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జగిత్యాల లోని ఒక ప్రైవేట్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు, కూడా భాగస్వాములే అని, వారి భాగస్వామ్యంతోనే ప్రభుత్వం విజయాలు సాధిస్తుందని విజయ ఫలాలను ఉద్యోగులకు కూడా




అందించాలని కోరారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో మేరకు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు అందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తదనుగునమైన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ఉపాధ్యాయులు పాత్ర తగ్గించి ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ నిపుణులతో చర్చించి విద్యార్థులకు శ్రేయస్సు కల్గించే నిర్ణయాన్ని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజభీంకర్ గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, బొల్లె చిన్నయ్య, బేతి సాయి కృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గంగుల రణధీర్, జిల్లా బాధ్యులు గుర్రం రాజు, అంగడి రవీందర్, సతీష్ గౌడ్, ఓదెల శేఖర్, నాగభూషణం, హరీష్, రాజ్ కిషోర్, మైపాల్, సమియోద్దీన్ సతీష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

**సూర్య జగిత్యాల**




లయన్స్ క్లబ్ అఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో 2వ డయబెటిస్ టెస్టింగ్ క్యాంపుని ఆదివారం ఉదయం 6:30 గంటల నుండి 8.00 గంటల వరకు జగిత్యాల శ్రీ కోదండ రామా లయం వాకర్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆవరణలో ఏర్పాటు చేశారు. వాకర్ సభ్యులు 130 మందికి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. షుగర్ తో బాధపడుతున్న వారికి పాటించవలసిన ఆహారపు అలవాట్ల పాంప్లెంట్స్ ఇవ్వడం తో పాటు కొత్తగా షుగర్ డిటెక్ట్ అయిన వారిని ఫాలో అప్ టెస్ట్ల కొరకు హాస్పిటల్కి పంపించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ జగిత్యాల అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, ఉపాధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు, మానపురి శ్రీనివాస్, కట్ల శ్రీనివాస్, తంగెళ్ల రమేష్, గాలిపెల్లి నర్సయ్య,సామల శ్రీహరి, కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాదు తరలిన అంబేద్కర్ మాల సంఘ నాయకులు

**సూర్య-కోరుట్ల**



ఆదివారం హైదరాబాదులో జరిగిన హలో మాల.. చలో హైదరాబాద్... మాలల సింహ గర్జనకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ నాయకులు సుమారు 1000 మంది బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకే మనువాద పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. దేశంలో మాలల సత్తాను చూపిస్తామని తెలిపారు. ఈ మాలల సింహ గర్జనకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా మాలలు హాజరై సభను విజయవంతం చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాజనర్సయ్య, ఉయ్యాల శోభన్, బద్ది మురళి, రాజేందర్, రాస మల్ల రాజనర్సయ్య, గోరువంతులు నారాయణ, బొలుమల్ల నరేష్, బద్ది సంజీవ్, గంగారెడ్డి, ఉమ్మడి గంగాధర్, సుమన్, ప్రశాంత్ ,చంద్రం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సినీ నటుడు హీరో శ్రీకాంత్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం సినీ నటుడు శ్రీకాంత్ నిర్మాత విజయ్లు దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సినీ నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ కార్తీక మాసంలో సందర్భంగా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం రామకృ ష్ణారావు, ఏ ఈ ఓ అంజయ్య, సూపరింటెండెంట్ హరి హరినాథ్, సునీల్ కుమార్, చంద్రశేఖర్, చెక్కిళ్ళ అశోక్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు బంగారి స్వామి తెలిపారు. కోరుట్ల రెనే ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ ఆస్పత్రి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు బిపి, ఇ సి జి, బి ఎం ఐ, జి ఆర్ బి ఎస్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులు సమీర్ మాట్లాడుతూ అందరికీ అత్యవసర వైద్య సేవలు అందించే లక్ష్యంగా మొట్ట మొదటి సారిగా కోరుట్ల పట్టణంలో వెంటిలేటర్తో కూడిన ఐ సి యూ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులి హరి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది జనరల్ మేనజర్ అరవింద్, అడ్మినిస్ట్రేటివ్ బత్తిని అనుదీప్, మార్కెటింగ్ మేనేజర్ నూతిపల్లి వెంకటేష్, నవీన్, ముస్కాన్, ఉష తదితరులు ఉన్నారు.

## విజయోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు

**సూర్య మేడిపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు వారం రోజుల పండుగలో భాగంగా మొదటి రోజైన ఆదివారం విద్యా దినోత్సవం సందర్భంగా మేడి పల్లి మండల కేంద్రములో మండల స్థాయి వ్యాసరచన పోటీలను మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నర్సయ్య ఆద్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల 90 మంది విద్యార్థులు హాజరై పాల్గొన్నారు. పునరుత్పా దక శక్తి వనరులు అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి సీ హెచ్.వర్షిణి కట్ల కుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని, ద్వితీయ బహుమతి యు.అనన్య,తృతీయ బహుమతి ఏ.భువన మేడిపల్లి మండల మోడల్ స్కూల్ విద్యార్థి నులు గెలుపొందారు. ఈ కార్య క్రమంలో జిల్లాపరిషత్ మేడిపల్లి కంప్లెక్ ప్రధాన ఉపాద్యాయులు అబ్దుల్ అమీద్,కల్వకోట జిల్లాపరిషత్ ప్రధాన ఉపాద్యాయులు అందే రాజేంద్ర ప్రసాద్,వివిధ పాఠశాలల ఉపాద్యాయులు,సమగ్ర శిక్ష సిబ్బంది,సీ ఆర్ పి లు పాల్గొన్నారు.

## విజయోత్సవాలలో భాగంగా వ్యాస రచన పోటీలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ప్రజా పాలన విజయోత్సవాలు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం, ఇందులో భాగంగా మొదటి రోజు విద్యాశాఖకు కేటాయించినారు అందులో భాగంగా ఆదివారం రోజున జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు "ప్రజాపాలన- విజయోత్సవాలలో "భాగంగా ఇబ్రహీంపట్నం మండల స్థాయిలో "Renewable Energy Sources "(పునరుత్పా దక ఇంధన వనరులు) పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది .ఇట్టి పోటీలో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనరు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా 1. రూప్లాష, zphs గోదూర్, 2.సంతోషి, MPHS కోజన్ కొత్తూరు, 3. హరీశిక, zphs ఇబ్రహీంపట్నం గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయి ప్రైజులు అందిచడం జరిగింది. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యధికారి బండారి మధు,కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు రాజన్న, అన్ని పాఠశాలలా ఉపాద్యాయులు, MRC సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయంలో ఆదివారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా, సహాధ్యక్షులు నాగుల బిక్షపతిల సమక్షంలో నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా టి ఆర్ నగర్ ఉర్దు మీడియం స్కూల్ లో ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయుడు సూర్యనారాయణ, అద్యక్షులుగా బల్వంతాపూర్ ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయుడు కట్కం నరెందర్, ఉపాధ్యక్షులుగా ఎస్ ఏ హింది ఉపాధ్యాయురాలు జయలలిత, ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయులు ఎండి హమీదుల్లా, ఎన్ గంగన్న, ఎస్ఏ హింది ఉపాధ్యాయుడు శ్రీధర్ ప్రధాన కార్యదర్శిగా పొలాస ఉర్దూ మీడియం స్కూల్ లో ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయుడు చంద సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులుగా రాజారం స్కూల్ లో ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయులు సుగుణకళ, ఎండి ముజకిర్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మాజీ ఎంపీని పరామర్శించిన ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ ఎంపీ గొట్టే భూపతిని ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పరామర్శించినారు. కొన్ని రోజుల క్రితం మాజీ ఎంపీ గొట్టే భూపతి భార్య అనారోగ్యంతో చనిపోయినారు. కావున నగరంలోని మంకమ్మతోటలో వారి గ్రూహానికి వెళ్లి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పరామర్శించి తన ఆరోగ్యం గురించి కుడా తెల్సుకొని వారి భార్య ఫోటోకు పూలు వేసి సంతాపం తెలిపారు. ఎమ్మెల్సీతో మాజీ ఎమ్మెల్యే వి మెహన్ రెడ్డి,మహమ్మద్ తాజొద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, నేహాల్ అహ్మద్,కలిముద్దీన్, లక్ష్మన్, ఇస్మాల్ ఉన్నారు.

# పట్టభద్రులకు అండగా ఉండి సేవ చేస్తా..

## - నిరుద్యోగుల, ఉద్యోగుల పక్షాన గొంతుకనవుతా
## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అండగా ఉండి సేవ చేసుకుంటానని కరీంనగర్,మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని ఐటిఐ కళాశాల నుండి ఆర్ ఆర్ గార్డెన్ వరకు పట్టభద్రుల ఓటర్లు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ చట్ట సభల్లో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై గళం విప్పుతానని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే పట్టబద్రుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన దాకాలాలు లేవని తనను గెలిపిస్తే ప్రతినిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్ చేసిన వారికే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు తెలుస్తాయని తను అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి నిరుద్యోగుల పక్షాన పోరాడడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన వారిని ఎమ్మెల్సీ ఎన్నికలలో నిలబెడుతున్నారని ఆరోపించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎంతోమందికి 18 సంవత్సరాలుగా బాసటగా నిలుస్తున్నానని, పోటీ పరీక్షల శిక్షకనిగా నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి చూసిన వాడినని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పట్టభద్రులకు హామీ ఇచ్చారు. అనంతరం సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్ ప్రసన్న హరికృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్స్, బీసీ సంఘం నాయకులు మల్లేశం యాదవ్, అజయ్, రాజ్ కుమార్, నోమురి శ్రీధర్, మనోజ్, రవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.






# చిక్కరు... దొరకరు...

## - మట్టి మాఫియా దోబూచులాట - అధికారులకు సవాల్ గా మారిన మట్టి మాఫియా

**సూర్య, హుజురాబాద్**

పేరుకు మట్టి వ్యాపారమే కానీ... అనుమతులు లేకుండా మట్టి విక్రయాలు చేస్తూ బాగా డబ్బులు గడిస్తున్నారు.... కొంతమంది కింది స్థాయి అధికారుల తోడ్పాటుతో వారి అక్రమ మట్టి వ్యాపారం మూడు ట్రాక్టర్లు... ఆరు టిప్పర్లుగా కొనసాగుతుంది... ప్రతిరోజు మట్టిని తరలిస్తారు కానీ అధికారులు వచ్చినప్పుడు మాత్రం దొరకరు... నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం వీరి వ్యాపారం సవాలుగా మారింది.... హుజురాబాద్ పట్టణ శివారులోని రంగాపూర్ - సిర్సపల్లి గ్రామాల శివారులోని పాండవుల గుట్ట వద్ద అనధికారికంగా మట్టిని తవ్వుతూ ట్రాక్టర్లలో, టిప్పర్లలో మట్టి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఎవరైనా అధికారులు వచ్చి



అనుమతి లేకుండా చేస్తున్నందుకు ట్రాక్టర్లు సీజ్ చేస్తున్నామని చెబితే అధికారులు వేసిన ఫైన్ కట్టి ఆ నాలుగు రోజులు రవాణాకు దూరంగా ఉండి తిరిగి యధావిధిగా చేస్తున్నారు. ఇటీవల మట్టి మాఫియా పై మీడియాలో వార్తలు రావడంతో అధికారులు కొందరిని బైండోవర్ చేయగా రెండు వాహనాలను సీజ్ చేశారు. మరికొన్ని వాహనాలు తప్పించుకొని పోయాయి. వాటిపై ఇప్పటికీ పోలీసులు కేసు పెట్టలేదు. ఇదిలా ఉండగా ఆదివారం మట్టి ని గుట్ట నుండి జోరుగా తరలిస్తున్నారు అన్న సమాచారం హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్యకు రావడంతో ఇతర సిబ్బందికి చెప్పకుండా తానే కారులో సంఘటన స్థలానికి వెళ్లేసరికి.. రెవిన్యూ అధికారులు వస్తున్నారన్న సమాచారం ఎలా లీక్ అయిందో ఆయన వెళ్లేసరికి ఒక్క వాహనం లేకుండా పోయింది. దాంతో చేసేదేమీ లేక తహశీల్దార్ కనకయ్య తిరిగి కార్యాలయానికి వచ్చారు. ఈ సంఘటనతో మట్టి మాఫియా నెట్ వర్క్ ఎంత బలంగా ఉందో తెలుస్తుంది. సంబంధిత ఉన్నతాధికారులు ఈ సంఘటనను చూసి మూకుమ్మడిగా దాడులు చేస్తే తప్ప మట్టి మాఫియా అక్రమ రవాణాను అరికట్టడం సాధ్యం కాదని ప్రజలనుకుంటున్నారు.

## ఘనంగా CVVM హాస్పిటల్ 5వ వార్షికోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఉన్న CVVM హాస్పిటల్ ఐదవ వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంది. గత ఐదు సంవత్సరాలుగా అనేక రకమైన జబ్బులకు విశిష్ట సేవలు అందిస్తున్నామని ఐదవ వార్షికోత్సవం సందర్భంగా అన్ని రకాల డిపార్ట్మెంట్లో అర్హులకు, ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఓపి సేవలు కూడా అందిస్తామని చైర్మన్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్లో 11 డిపార్ట్మెంట్లో ఆరోగ్య సేవలో ఉన్న ఏక హాస్పిటల్ CVVM హాస్పిటల్ అని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలే కాకుండా అన్ని రకాల ఇన్సూరెన్సులకు, క్యాష్ లెస్ సదుపాయం, గవర్నమెంట్ ఉద్యోగులకు, పెన్షనర్లకు రియంబర్స్మెంట్ సౌకర్యం కలిగిందని తెలిపారు. హాస్పిటల్ లో క్యాత్ లాబ్, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ 2Dఈకో, అడ్వాన్స్ లాబరేటరీ, నర్సస్ లాంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్చార్జి డాక్టర్ సునీత చాట్ల, డాక్టర్ అనుదీప్ బచ్చు, డాక్టర్ మూర్తి, కన్సల్టెంట్ డాక్టర్లు, హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## మున్నూరు కాపు ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మున్నూరు కాపు ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం బృందావన్ గార్డెన్ భగత్ నగర్ లో నిర్వహించారు. సమావేశంలో మున్నూరు కాపు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఇట్టి సమావేశంనకు వీర బుచయ్య పటేల్ జిల్లా అధ్యక్షుల వారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ పటేల్, బాల శ్రీనివాస్ పటేల్ రాష్ట్ర అధ్యక్షులు, ఇటుకాల వెంకటకిషన్ పటేల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మామిడి రమేష్ పటేలు రాష్ట్ర కోశాధికారి, రాష్ట్ర సహాయ కార్యదర్శినూగ్గిల కిషన్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామ సతీష్ పటేల్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు వంగ సుధాకర్ పటేల్, గాజనాగులు పటేల్, శ్రీగిరి శ్రీనివాస్ పటేల్ కోశాధికారి కరుణాకర్, జగి త్యాల జిల్లా అధ్యక్షులు కందు కూరి రవిబాబు పటేల్, రాష్ట్ర బాధ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూమ్ రవిందర్ పటేల్, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ సుధీర్ పటేల్, పసుల రవికుమార్ పటేల్, మధు పటేల్, రాజన్ బాబు పటేల్, నంది శ్రీనివాస్ పటేల్, కుల్ల జయేందరు పటేల్, పేరుక నరసయ్య పటేల్, రాజగోపాల్ పటేల్, శ్రీహరి పటేల్ సారయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

**సూర్య, హుజురాబాద్**



జాతీయస్థాయి హాకీ పోటీలకు హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థినిలు ఎంపిక అయ్యారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో రాష్ట్రస్థాయి హాకీ ముగియగా కరీంనగర్ జిల్లా తరపున ఆడి హాకీలో మంచి ప్రతిభ కనబరిచిన నిమ్మటూరి మిధున, మాటూరి అవిజ్ఞ, మైటీ ఏంజెల్, సాదుల సహస్ర, చింతల పరిణిత జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 9వ తేదీ నుండి మధ్యప్రదేశ్ లోని మంద్ సౌర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారు. వీరి ఎన్నిక పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ ఉమామహేశ్వర్, భూసారపు శంకర్, హాకీ కోచ్ తిరునహరి శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్లు అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ బిపి పరీక్షలు

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీరల వంచ గ్రామంలో గ్రామ ప్రజలకు ఉచిత షుగర్ బిపి వెయిట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ మాట్లాడుతూ మధుమేహం బిపిఉన్న వ్యక్తులకు ఉచిత సలహాలు ఇవ్వడం జరిగింది. ఉదయం పూట నడక మిత ఆహారం తాజా కూరగాయలు ఆకుకూరలు భుజించాలని మద్యపానం ధూమపానం మానేయాలని వ్యాయామం చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అక్కనిపల్లి అజయ్ కుమార్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాశం నరసింహారెడ్డి క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు క్లబ్ సభ్యులు వనపర్తి వెంకటేశం గ్రామ పుర ప్రముఖులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తే సహించేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఓ సమావేశంలో మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో క్రీడాకారులకు మంచి సదుపాయాలు కల్పించడానికి అప్పటి ప్రభుత్వాధినేత కేసిఆర్ ను ఒప్పించి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని అడ్డుకుంటున్నారని అన్నారు. స్టేడియం పనులు క్యాన్సిల్ అయ్యాయని చెప్పడం దారుణమని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు నాపై కోపం ఉంటే నేరుగా నాపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. హైడ్రా పేరిట హుజురాబాద్లో పేదవాడి ఇండ్ల జోలికి పోవద్దని, అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు పేదల జోలికి రాకుండా ఉండాలని అన్నారు.

## జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో 2కే రన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 2కే రన్ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, కోచ్లు, విద్యార్థిని విద్యార్థులు,స్పోర్ట్స్ పర్సన్స్, కార్యాలయ సిబ్బంది సుమారుగా 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వ్యాస రచన పోటీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ప్రజా పాలన విజయోత్సవాల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో నాగభూషణం ఆదివారం బీర్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. నర్సింహులపల్లి పాఠ శాల నుండి జి శ్రీనిధి, తుంగూర్ నుండి వై సాత్విక్, బీర్పూర్ నుండి కే అమూల్యలు సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరిని ఎం ఈ వో నాగభూషణం అభినందించారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి మార్గమే.. పట్టభద్రుల ఎమ్మెల్సీ

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
## - నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
## - యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేస్తాను



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి సాధ్యమయ్యే మార్గమే పట్టభద్రుల ఎమ్మెల్సీ అని... వారి ప్రతినిధిగా శాసనమండలిలో అడుగుపెట్టి పట్టభద్రుల గొంతుకను వినిపించాలని నిర్ణయించుకున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.మొదటగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంటే ఎవరికీ పట్టని ఓటర్లుగా, భద్రత లేని వ్యక్తులుగా తయారయ్యారు. కనీసం సాధారణ ఓటరుకు ఉన్న గౌరవం కూడా ఈ ప్రభుత్వాలు, పార్టీలు పట్టభద్రులకు ఇవ్వడం లేదు. దీనికి కారణం పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతు పటిష్టమైంది కాకపోవడం. పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వాళ్ళు ఎమ్మెల్సీగా ఉండకపోవడం అని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల పేరిట అభ్యర్థులు కనీస ఎజెండాను కూడా ప్రకటించకపోవడం దురదృష్టకరం. పట్టభద్రుల ఓట్లను అడిగే చాలమంది అభ్యరులకు పట్టభద్రులను తయారు చేసిన అనుభవం, వారికి ఉపాధి కల్పించే ముందుచూపు లేకపోవడం మనదౌర్భగ్యం అని అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను. ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకునాన్నను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశాను.కానీ ఇది సరిపోదు. నావరకు చేరుకోలేని వారు, నేను ఒక విద్యా సంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయి. అందుకే కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ యొక్క ఆశీర్వాదంతో పోటీ చేస్తున్నానని అన్నారు. వివిఎన్ ఆర్ టీమ్ ద్వారా మొదటి దశలో దాదాపు 2,00,000 పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా గత 10 సంవత్సరలలో నిరుద్యోగ సమస్య పెరిగింది. ఉత్తర తెలంగాణలో ఉన్న శాతావాహన, తెలంగాణ యూనివర్సిటీలను ఉస్మానియా యూనివర్సిటికి దీటుగా అభివృద్ధి చేయడంలో కృషిచేస్తాను. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్నా వారందరికి హెల్త్ కార్డు సదుపాయం కల్పించడంలో పూర్తిగా సహకారం అందిస్తాను అని అన్నారు. ఆదిలాబాద్లో ప్రత్యేక యూనివర్సిటి లేని కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు అనేక సమస్యలు ఎదురుకుంటూన్నారు. యూనివర్సిటి ఏర్పాటు కృషిచేస్తాను అని అన్నారు. JNTU కొండగట్టుకు యూనివర్సిటి హెరీదా కల్పించడంలో కృషి చేస్తాను అని అన్నారు.రెసిడెన్షియల్, గురుకుల మరియు మోడల్ స్కూల్ అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుకోసం కృషి చేస్తాను. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4 డిఎలు ఇప్పించెందుకు కృషిచేస్తాను. 317 జి.ఒ. ద్వారా ఉద్యోగులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలి చేయించెందుకు కృషి చేస్తాను అని అన్నారు.ఫీజు రియింబర్స్మెంట్ సకాలంలో విడుదల కొరకు నావంతు కృషిచేస్తాను.పోటి పరీక్షలకు సిద్ధమౌతున్న నిరుద్యోగ యువత కోసం ఉచిత యాప్ను ప్రవేశపెట్టడం జరిగింది.లైబ్రరీలకు సొంతభవనాలు మరియు వాటి డిజిటలైజేషన్ ఏర్పాటుకు కృషిచేస్తాను. లైబ్రరీలలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు భోజన వసతితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాము అని అన్నారు.నిరుద్యోగ యువతకు 24గం.లు లైబ్రరీ అందుబాటులో ఉంచుతూఅందుకోసం ముగ్గురు గ్రంథాలయ నిర్వహకులను నియమించడం కోసం కృషిచేస్తానని అన్నారు.ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ నరేష్, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, సుక్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, తానిపర్తి తిరుపతిరావు, చిదుర సురేష్, టీఎన్జీవో ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, సంగెం లక్ష్మణరావు, అపూర్వ వేణు, వి సతీష్ కుమార్,కనకం వంశీ, కాశి పెద్ది శ్రీధర్ రాజు, రాజిరెడ్డి,కిషన్ నాయక్, పెండ్యాల కేశవరెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, Tpjma, ట్రస్మా జనరల్ సెక్రెటరీ మజీద్, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అజీజ్, సర్దార్ శార్దూల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి క్రీడలు దోహదం

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
## - సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవాల్లో జిల్లా కలెక్టర్
## - ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు సీఎం కప్ పోటీల సందర్బంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం 2కే రన్ పోటీలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ దాకా 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు విద్యార్థులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల వేడుకలను ప్రభుత్వం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలో 2 కే రన్ నిర్వహించామని అన్నారు.2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, యువతను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు, ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడా కారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ. రమేష్ కుమార్, డీ.వై.ఎస్.ఓ.రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, పీ.డీలు, పీ.ఈ.టీ.లు, వాలీబాల్ అకాడమీ క్రీడాకారులు, యువతీ యువకులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని ఆదివారం కార్తిక మాస చివరి ఆదివారం నేపథ్యంలో హీరో శ్రీకాంత్, నటుడు చంద్రకాంత్, నిర్మాత విజయ్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం ఉన్నట్లు తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించగా, శ్రవణ్ లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ఏఈఓ జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, జూనియర్ అసిస్టెంట్, సింహాచారి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# సూర్య కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

## - పౌర హక్కుల కోసం సమన్వయంతో అవగాహన

**సూర్య ఎండపల్లి**

**సూర్య ఎఫెక్ట్**


సూర్య
31 Oct 2024 - Page 4
తూతూ మంత్రంగా పౌరహక్కుల దినోత్సవ
- కానరాని మండల స్థాయి అధికారులు
- అన్ని తానై కార్యక్రమాన్ని నిర్వహించిన రెవిన్యూ శాఖ
సూర్య ఎండపల్లి
సమాజంలో సామాజిక ఆర్థిక, సాంస్కృతిక వివక్షల నేపథ్యంలో ఎస్సీ,ఎస్టీ వర్గాల వారికి రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కుల పై ప్రభుత్వ ఆదేశాల మేరకు ...

తూతూ మంత్రంగా పౌర హక్కుల దినోత్సవం, కానరాని మండల స్థాయి అధికారులు అనే శీర్షికన గత నెలలో పౌర హక్కుల అవగాహన కార్యక్రమం పై సూర్య దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం నుండి స్పందన వచ్చింది శనివారం మండలంలోని శానబండ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై సమన్వయంతో పనిచేసి పౌర హక్కులపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం తో యంత్రాంగం సఫలీకృతమైంది గతంలో ఈ కార్యక్రమం మొక్కుబడి తంతుగా నిర్వహించేవారని సమాజంలో వెనుకబడిన వర్గాలపై ఇప్పటికీ చిన్న చూపు ఉందని వారికి రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను, సమాజంలో ఎదుర్కుం టున్న వివక్ష తదితర అంశాల పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమ ఆవశ్యకత ఎంతైనా ఉంది.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపంగా నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవాన్ని తూతు మంత్రంగా కాకుండా నిబద్ధత తో పనిచేయాల్సిన అవసరం ఉందని నొక్కి వక్కాణించిన సూర్య దినపత్రిక కథనంతో అన్ని శాఖల అధికారులు హాజరై అవగాహన కల్పించడం హర్షించదగ్గ విషయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# స్మశానంలో వదిలేసిన తల్లిని తీసుకెళ్లిన కొడుకులు

**సూర్య జగిత్యాల**



కన్న తల్లిని శ్మశాన వాటికలో వదిలి పెట్టిన కనికరంలేని కుమారులు. ఆర్డీవో మధుసూదన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చొరవతో వృద్ధురాలిని తమతో తీసుకెళ్లారు.ఆర్డీవో మధుసూదన్ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సహకారంతో వృద్ధురాలి కుమారులను ఆర్డీవో కార్యాలయానికి పిలిపించారు.తల్లిని ఇలా వదిలిపెట్టితే 3 నెలల జైలు శిక్ష, జరిమానా కేసు ఉంటుందని,తల్లీ కొడుకుల బంధం పై ఆర్డీవో మధుసూదన్,సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు.మరోసారి ఇలా చేయమని రాత పూర్వకంగా ఆ కుమారులు సమ్మతిపత్రం రాసిచ్చారు.అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో సఖీ కేంద్ర పర్యవేక్షణ లో ఉన్న వృద్ధురాలిని కుమారులకు అప్పగించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సఖీ కేంద్ర అడ్మిన్ లావణ్య, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు

## - కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పోలీస్లు విధులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని కమాన్ పూర్ ఎస్.ఐ కొట్టే ప్రసాద్ అన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం కమాన్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లు ముత్తె ప్రకాష్, కందుకూరి వంశీకృష్ణ, జొన్న రాజేష్, కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవిలు విధులలో చేరారు. విధులలో చేరి, ఎస్.ఐ కొట్టే ప్రసాద్ కు జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్గా ఉండాలని అన్నారు. వీటితోపాటు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ బాపన్న పాల్గొన్నారు.

# ముధిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య కోనరావుపేట

ముధిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ముదిరాజు లను బిసి ఏ లో చేర్చేందుకు ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో పెట్టామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలకేంద్రానికి 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ముదిరాజ్ రైతులు ఏ కారణంతో మరణించినా రూ. 5 లక్షల బీమా పరిహారం ఆ బాధిత కుటుంబానికి అందించేందుకు జీవిత బీమా సంస్థకు ప్రీమియంగా రూ.1,455 కోట్లు చెల్లించమన్నారు.అధికారం చేపట్టిన వెంటనే రైతులను బాగు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమల్లోకి తెచ్చిన వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని, ఉచిత విద్యుత్తుకు ఈ ఏడాది రూ.10444 కోట్లు సబ్సిడీగా చెల్లించామన్నారు. గత ప్రభుత్వ



హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం వల్లనే కోటీ 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించినట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని, ఈ సారి కాళేశ్వరం నీరు బొట్టు ముట్టకుండా కోటీ 50 లక్షల మెట్రిక్టన్నుల ధాన్యం దిగుబడి సాధించామన్నారు.

**- బిసి కులగణంతో బిసిలకు రాజకీయ అవకాశం**

బిసికులగణనతో బిసిలకు రాజకీయ అవకాశం లభిస్తుందని మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు అన్నారు. గత ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యానికి గురై వెనుకబడిన బీసీల అభ్యున్నతికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో బీసీ కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. బీసీ కుల గణన పూర్తయితే బీసీలలో అగ్రస్థానంలో ఉన్న కులాలకు రాజకీయ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. బీసీ విడుదల రాజకీయ అభివృద్ధి కోసం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీలు ముదిరాజులను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవించిందన్నారు. ముదిరాజుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారుల సంక్షేమానికై మత్స్య శాఖ నుండి నిధుల కేటాయింపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముదిరాజులకు గుర్తింపునిచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ముదిరాజుల ఆత్మగౌరవాన్ని నిలుపుకుందామని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మెదక్ పార్లమెంటు ఇంచార్జి నీలం మధులను ముదిరాజుల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ముధిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్, నాయకులు కొలకాని నాగరాజు, బోండ్ల రమేశ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు వెంకన్న,ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగా ధర్,జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి, నాయకులు రాస రవీందర్ రెడ్డి, ముదిరాజుల సంఘాల నాయకులు కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశిష్టాత్మకంగా ప్రజా పాలనలో భాగంగా వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విష్టాద్వకంగా ప్రజా పాలనలో భాగంగా విద్యార్థులకు 9 రోజులపాటుగాను క్రీడలు వ్యాసరచన పోటీలు వివిధ వి నిర్వహిస్తున్నట్లు తెలిపారు 5 తారీఖు నాడు క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, కేజీబీవీపీ ప్రిన్సిపల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

### - ధర్మారంలో ఘటన

సూర్య కోనరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం లో టివిఎస్ మోపెడు వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన సైభాష్ (25), ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు బైక్ పై సిరిసిల్ల వైపు వెళుతుండగా ధర్మారం గ్రామానికి చెందిన జవాజి మల్లయ్య అనే గీత కార్మికుడు రోజు మాదిరిగా ఈత చెట్లను గీసేందుకు తన మోపెడు వాహనంపై వెళుతున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు యువకులు బైక్ పై అతివేగంతో వచ్చి మోపెడు వాహనాన్ని వెనకాల ఢీకొట్టి పక్కనే ఉన్న టీ ఫైబర్ పోల్‌పై పడడంతో సైబాష్ తలకు తీవ్ర గాయాలయ్యా యి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి తీవ్రంగా గాయపడ్డ వారిని అంబులెన్స్‌లో సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. చికిత్స అందించేలోపే సైబాస్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

సూర్య కోనరావుపేట

గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో చోటు చేసుకుంది.చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం కోలనూరు శివారులో ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. కరీంనగర్ కు చెందిన జక్కం సాయి కృపాకర్ (19), కొలనూరుకు చెందిన గాజుల వేణి అరుణ్ (21), నూగురి సాయికృష్ణ (19) ముగ్గురు కలిసి గ్రామ శివారులో గంజాయి సేవించుటకు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.నిందితుల వద్ద నిందితుల వద్ద 52 గ్రాముల గంజాయితోపాటు పల్సర్ బైక్‌ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.

## సమస్యల వలయంలో వారసంత

### - ఇష్టానుసారంగా పనుల నిర్వహణ

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండలం కేంద్రంలో ప్రతి ఆదివారం వార సంత నిర్వహిస్తారు కొద్ది రోజుల క్రితం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పనులు చేయడంతో అటు ట్రాఫిక్కు అంతరాయం డ్రైనేజీ నిర్మించకపోగా అలాగే రోడ్డు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు మధ్యలో వదిలేశారు. మురుగునీరు పారడంతో కొద్దిరోజులగా వారసంత ఆ మురుగునీటిలోనే నడిపించారు అయితే ఇటీవల గ్రామస్తులు కొంతమంది అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేశారు. అయితే అంతకుముందు ప్రధాన కూడలి వద్ద 50 సంవత్సరాల క్రితం నుండి నడుస్తుంది అని ఫలవర దుకాణదారులు హొటల్ దారులు అన్నారు. మాకు గిరాకీ తగ్గింది అని అన్నారు. అయితే ఈరోజు మళ్లీ మార్కెట్ అక్కడ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ప్రధాన కూడలి వద్ద ఉన్న వ్యాపారస్తులు వచ్చి ఇక్కడ షాపులు పెట్టవద్దని అనడంతో గ్రామస్తులు రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తుంది అక్కడ కూరగాయలు ఎలా పెట్టి ఎలా అమ్ముతారు అని అని అన్నారు. కొంతమంది పెద్ద మనుషులు గ్రామ కార్యదర్శి లీటర్ సమర్పించి ఇక్కడ ఏర్పాటు చేయాలనేది గ్రామ సభ ఏర్పాటు చేయాలనేది గ్రామ సభలో మాట్లాడుకోండి అని పలువురు అన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని బయటకి తీయడం ఉపాధ్యాయుల బాధ్యత

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సూర్య రుద్రంగి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కు ఉన్న కళ నైపుణ్యాన్ని వెలుగు తీయడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. విద్యార్థులకు ఏ రంగంపై ఆసక్తి కనబరిస్తే ఆ రంగం వైపు వారిని ప్రోత్సహించాలన్నారు. నేటి విద్యార్థులు రేపటి దేశ సంపదని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, సీఆర్పీ అంగల శ్రీవాణి, మండల కోఆర్డినేటర్ ఎల్ల గంగాధర్, ఉపాధ్యాయులు గడప వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలతలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ఢీకొని గీతా కార్మికుడు మృతి

సూర్య ముస్తాబాద్



ఇటుక లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఢీకొని గీతా కార్మికుడు మృతి చెందిన ఘటన పోతుగల్ గ్రామములో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోతుగల్ గ్రామానికి చెందిన కైలాసం గౌడ్(60) అను నతడు ఆదివారం ఉదయం ఈదులకు వెళ్తున్న నేపథ్యంలో జెగ్గరావు పల్లె గ్రామానికి చెందిన కాయిత రాజేష్ అనే వ్యక్తికి చెందిన ఇటుక బట్టి నుండి వస్తున్న ఇటుక లోడ్ ట్రాక్టర్ కైలాసంనీ బలంగా దికొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.1995-96 బ్యాచ్ 7 వ తరగతి విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. 30 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన విద్యార్థులు రాము, కొండల్ రెడ్డిలకు నివాళులర్పించారు. పూర్వ ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యనారాయణ, కృష్ణ మూర్తిలకు పూర్వ విద్యార్థులకు పాదాభివందనం చేశారు.శాలువా కప్పి పూలమాలలతో పూర్వ విద్యార్థులు సన్మానించారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మృతి తీరనిలోటు

సూర్య జగిత్యాల

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండె పోటుతో మరణించడం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని జగిత్యాల జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు.బాల మల్లేష్ మృతికి భూమేశ్వర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి దశ నుండి యువజన నాయకుడిగా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జాతీయపార్టీ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసి ప్రజల్లో, పార్టీలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు. వారి హటన్మరణం పార్టీకి తీరనిలోటని మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ మండల కన్వీనర్ శనిగరపు ప్రవీణ్, సీపీఐ మండల నాయకులు రాచర్ల సురేష్, బొమ్మెన పురుషోత్తం, సుంకే ప్రకాష్, దుద్దేలా మల్లేష్, బరిగేలా సురేష్, మంతెన రాజు, మంతెన స్వామిలు మల్లేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

# ఐక్య ఉద్యమాల ద్వారానే సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఐక్య ఉద్యమాల ద్వారానే సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం అవుతుందని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ లోని యూనియన్ కార్యాలయంలో తెలంగాణ గోదావరిలోగా బొగ్గు గాని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) కార్యవర్గ సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికలు జరిగి సంవత్సరం గడుస్తున్న గని కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయన్నారు.మొన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో సమస్యలు



పరిష్కారం అవుతాయని కార్మికులు ఎదురు చూశారని ఈ స్ట్రక్చర్ మీటింగ్లో ఎలాంటి పురోగతి జరగ లేదన్నారు. గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉండే కానీ ఎలాంటి ఒత్తిడి చేయ కుండా యాజమాన్యం చెప్పిన వాటికి తల ఊపి రావడం జరిగిందన్నారు. ప్రధాన సమస్యలైన కార్మికుల సొంత ఇంటి కల, 20 లక్షల వడ్డీ లేని రుణం,మారుపేర్ల మార్పిడి నెరవేర్చలేదన్నారు. మారుపేర్లతో పెండింగ్ లో ఉన్న ఉద్యోగులు కార్మికులపై వేధింపులు కొనసాగుతున్నాయని ఇవేకాక గని కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.నిత్యం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు.గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక ప్రణాళిక బద్ధమైన ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, బి అశోక్, ఆర్జీ-2 డివిజన్ నాయకులు కొల్లూరి తిరుపతి, ఏ చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రవికుమార్, రాజు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలుచేయాలి

## - రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొలాస నరేందర్

**సూర్య, వేములవాడ**

సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులంగా గుర్తించాలని ప్రభుత్వానికి హై కోర్టు ఆదేశించడంతో సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులంగా చేర్చాలని రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కులం బదులుగా విశ్వ బ్రాహ్మణ (విశ్వకర్మ) కులవృత్తులు కమ్మరి, వడ్రంగి, కంచరి,శిల్పి,కంసాలి వృత్తులను సర్వే ఫార్మెట్ కాలం నెంబర్ 75,76,77,78, 79, కాలాలలో చూపించడం జరిగిందని, ఇలా కులాన్ని 5 కులవృత్తులుగా చూపించడం వలన,



విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)ల జనాభా తగ్గి, విశ్వబ్రాహ్మణ (విశ్వ కర్మ) లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజి కంగా,విద్య, ఉపాధి పరంగా, ఇతరత్రా అవకాశాలు కోల్పోయి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఫార్మెట్ ను సవరించాలని, రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు,బీసీ కమీషన్ కమిటీకి, గౌరవ బీసీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం కు ఎన్ని వినతి పత్రాలు సమర్పించినప్పటికి స్పందించక పోవడంతో రాష్ట్ర హైకోర్టును విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)సంఘం పక్షాన హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. హైకోర్టు క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)క బదులుగా చూపిన 5 కుల వృత్తులను ఒకే విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులంగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ హైకోర్టు తీర్పు నివ్వడం జరిగిందన్నారు.హైకోర్టు ఆదేశాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులానికి బదులుగా పేర్కొన్న 5 కుల వృత్తుల సంఖ్యా మొత్తాన్ని విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల సంఖ్యగా పరిగణనలోకి తీసుకొని, ఇట్టి వివరాలను ఆన్ లైన్ ద్వార కంప్యూటరైజేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పేదవారికి అండగా ఆఖరి మజిలీకి ముక్తి ఆశ్రమ్

- పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ

**సూర్య, మంథని**



మంథనిలో అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదవారికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుండటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదవా రిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నియోజకవర్గం లో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు, కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఉచితంగా ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి పూర్తి కార్యక్రమాలు చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన పుల్లూరి ఆంజనేయులు మంథని పట్టణంలోని ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఆంజనేయులు తల్లి లక్ష్మి మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహి ంచేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటు న్నారు. ఆదివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు బాధిత కుటుంబ సభ్యులకు ఆయన తెలియజేసి సంతాపం వ్యక్తపరిచారు.

# ప్రజా వంచన దినాలని విజయవంతం చేద్దాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో ప్రజా వంచన దినాలు సోమవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రామగిరి మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శెంకేషి రవీందర్ అన్నారు. మాజీ ఎం ఎల్ ఏ, మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన గ్యారెంటీల పేరు మీద తెలంగాణ ప్రజలను మోసపూరిత వాగ్దానంతో గద్దెనెక్కి విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి రామగిరి మండలంలో ఈ కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలకు రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# మృతడి కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రా నికి చెందిన పెరుమాండ్ల రవి గీత కార్మికుడు ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందగా గౌడ యువజన సంఘం మరో సారి అండగా నిలిచింది.బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ గౌడ యువజన సంఘం సభ్యులు రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. పొడాల శ్రీని వాస్, పొడాల సతీష్ 25 కేజీల చొప్పున బియ్యం అందచేశారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య,గౌడ యువజన సంఘం నాయకులు బూరుగు నరేష్,బూరుగు శ్రీనివాస్, బూరుగు శ్రీనాథ్, పవుడాల శ్రీనివాస్, కట్ల రాజు, గుర్రం సాయి,పూదరి మధు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 లో 5.62 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

- జీఎం సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరా లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.62 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిం దని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింద న్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓసీపీ-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓసీపీ-2 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యో గులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యా నికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతా యుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# అడ్రియాలలో రూ.20కోట్లతో కంటిన్యూస్ మైనర్ యంత్రం

- మిగిలిన 10 మిలియన్ టన్నుల బొగ్గు తీసేందుకు ప్రణాళిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుం దిన అడ్రియాల గనిలో లాంగ్ వాల్ యంత్రాలు తొలగించిన బొగ్గు పోగ మిగిలిన బొగ్గు తీసే ప్రక్రియపై యాజమాన్యం దృష్టి సారించింది. రూ. 1250 కోట్లతో 15/10/2015 తో ఉత్పత్తి ప్రారంభిం చిన ఈ గనిలో 3 సీమ్ లు ఉండగా, ఒక్కొక్క సీమ్లో 4 పానెల్స్ ఉన్నాయి. ప్రస్తుతం మొదటి సీమ్ లో 2 ప్యానల్స్ మూతపడగా, మూడవ ప్యానల్ లో త్వరలో బొగ్గు ఉత్పత్తి పూర్తవుతుంది. ఈ క్రమంలో నాలుగవ ప్యానల్ ప్రారంభిస్తారు. దాని కొరకు త్వరలో లాంగ్ వాల్ లో భారీ యంత్రాలను ఈ ప్యానల్ లోకి మార్చుతారు. ఈ లాంగ్ వాల్ ప్యానల్ లో సుమారు 10 మిలియన్ల బొగ్గు నిల్వలు మిగిలి ఉన్నాయి. లాంగ్ వాల్ యంత్రాల ద్వారా వదిలివేసిన ఈ బొగ్గును తొలగించేందుకు 'కంటిన్యూస్ మైనర్' యంత్రాలను ప్రవేశపె ట్టనున్నారు. రూ. 20 కోట్ల తో టెండర్లు పిలిచారు. ఈ మిగిలి పోయిన బొగ్గు ను 7 సంవత్సరాల లోపు తీయవలసి ఉంటుందని అడ్రియాల ఏరియా జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వ రావు, మేనేజర్ కోడెం జనార్దన్ లు తెలిపారు. ఇప్పటికే హై కెపాసిటీ కలిగిన లాంగ్ వాల్ యంత్రాలు నడుస్తూ ఉండగా, త్వరలో రోడ్ హెడ్డర్ యంత్రాలు, మరో టెక్నాలజీ కంటిన్యూస్ మైనర్ యంత్రాలను ప్రవేశపెట్టడం కోసం మెరుపు. ఇన్ని టెక్నాలజీలు కలిగిన బొగ్గు గని ఎక్కడ ఉంది అంటే అడ్రియాల గని అని పేర్కొనవచ్చు.



# నేటి నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

**సూర్య, జగిత్యాల**

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే డిసెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానుందని జగిత్యాల డీఎమ్,హెచ్ వో డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. డీఎంహెచ్ ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్, లెప్రసి) డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో కలిసి వైద్యాధికారుల, సూపర్వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ రెండవ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ఎల్ సి డి సి సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.జిల్లాలో 17 పీహెచ్సీ, 5 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సర్వే కొనసాగుతుందన్నారు.ఈ సర్వేలో ఆరోగ్య కార్యక ర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొని సర్వే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 34 కేసులు యాక్టివ్ ఉన్నాయన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చన్నారు.సర్వే నిమిత్తం ఇండ్లకు వచ్చే బృందాలకు పూర్తి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కుష్టు రహిత జిల్లాను తయారు చేయడంలో సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో వైద్యాధికారులు సూపర్వైజర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్ ఉన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ముఖ్యపాత్ర

**- ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- శిబిరం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం నవాబుపేట, సుందరగిరి గ్రామాల్లో పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ,కోరుట్లలోని వెటర్నరీ కళాశాల,పశువైద్యం,పశుసంవర్ధక శాఖ కరీంనగర్ జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించారు. రైతుల ఆర్థిక అభివృద్ధిలో పాడి పరిశ్రమ ప్రాధాన్యత ప్రాముఖ్యత పోషిస్తుందని, గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణ రెడ్డిలు సూచించారు. ముఖ్య అతిథులు గా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై పశువైద్య శిభిరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం పశు సమర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆవులు,గేదెలు, గొర్రెలు,మేకలు,కోళ్ల వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని,గర్భకోశ వ్యాధులకు తగిన



చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాన వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు. చూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృతిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు.ఈ శిబిరంలో 82పశువులకు గర్భ పరీక్షలు,గర్భాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు,322మందుల చికిత్సలు,5శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు పశు వైద్య శాఖ అధికారులు తెలిపారు.పశు పోషణలో ఖనిజ లవణ మిశ్రమం ప్రాముఖ్యతను వివరించారు.ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులకు ప్రబలుతున్న వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలు,నూతన నిర్వహణ పద్ధతులు,పలు అంశాలపై రైతులకు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు అవగాహన కల్పించారు.పాడి రైతులకు మినరల్ మిక్స్ మెంట్ ప్యాకెట్లు,నట్టల మందులు, వివిధ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.రైతుల నుంచి వస్తున్న స్పందన పట్ల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శ్రీనివాస్,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అసోసియేట్ డీన్, డాక్టర్ వేణుగోపాలరావు,పాల కేంద్రాల అధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,తిరుపతి,పాలకేంద్రం రూట్ సూపర్వైజర్ సీతా రవి,కరీంనగర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సకారం,డాక్టర్ అంబికా,డాక్టర్ శ్రీనివాస్,ఇతర అధ్యాపకులు 71మంది విద్యార్థులు జంతు హస్బెండరీ విభాగం వైద్యులు డాక్టర్ విజయ్ భాస్కర్,డాక్టర్ సాంబరావు, పాల కేంద్రం డైరెక్టర్లు గూళ్ల నాగరాజు, కాషవేణి రాజయ్య,మర్రి ఐలేష్,మర్రి బాలయ్య,పొతరవేణి రాజయ్య,సంధి రాంరెడ్డి,రవి,చంద్రయ్య,కార్యదర్శి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు

**- మాల మహానాడు**

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రకటన చేస్తూ మాలల కు కాంగ్రెస్, బిజెపిలు అన్యాయం చేస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగే మాల మహానాడు సింహ గర్జనకు మాలలు నియోజక వర్గం నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగానే కాకుండా, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు కృషి చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం విడ్డూ



రంగా ఉందన్నారు. ఓట్లు వేసి కాంగ్రెస్ ను ఎన్నికల్లో గెలిపిస్తే ఇప్పుడు మాలలకు అన్యాయం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇకనైనా వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోకపోతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. మాలల ఐక్యతతోనే ఎస్సీ వర్గీకరణకు చరమగీతం పాడాలని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అన్యాయం అన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే మాల, మాదిగలను విడదీస్తున్నారని మండిపడ్డారు. మాలలంతా ఐక్యతతో ముందుకు సాగకపోతే మనుగడ కష్టంగా మారుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా వర్గీకరణపై పునరాలోచించుకోవాలని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామి, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, మాల మహానాడు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పాక సతీశ్, భోగం దశరథం, తొగరు బుచ్చయ్య, జూపాక శ్రీనివాస్, కాయిత రాములు, వేముల పుష్పలత, సొల్లు సునీత, తోగరు బిక్షపతి, బత్తుల సమ్మన్న, కోడిగుటి ప్రవీణ్, సిరిమల రాజు, కత్తరమల్ల సదానందం, పోతుల సంజీవ్, ఎడ్ల బక్కయ్య, ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య

**సూర్య సైదాపూర్**



తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కోసం క్రిష్టియ చేసిన త్యాగాన్ని స్మరిస్తూ పోలీస్ కృష్ణయ్య అమరహే అంటూ నినాదాలు చేశారు.గత ప్రభుత్వం వారికి విగ్రహం ఏర్పాటు చేయాలని చెప్పి కూడా చేయలేకపోయిందని,ఈ ప్రభుత్వమన్న చేయాలని ముదిరాజులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి, గుల్ల అశోక్,ముదిరాజ్ మహాసభ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ మద్ది పవన్ ముదిరాజ్,గుల్ల అజయ్ ముదిరాజ్,తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం,సైదాపూర్ గ్రామ అధ్యక్షుడు నెల్లి రాములు,దుద్దెనపల్లి అధ్యక్షులు పెసరు సంపత్,గుల్ల సారయ్య,నీర్ల వెంకటరాజం, బోళ్ల సమ్మయ్య,నెల్లి సదానంద, నీర్ల మల్లేష్,నెల్లి శ్రీనివాస్, గాలిబు రమేష్, పోలుదాసరి ప్రవీణ్, మామిడి సురేష్,నెల్లి అశోక్, గుల్ల హరీష్, బొల్లి సురేష్, గుల్ల రాజు, మద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ కిష్టన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజు జేఏసీ వారిచే ఘనంగా నివాళులు అర్పించి కిష్టన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామ ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వమే అధికారికంగా కిష్టన్న జయంతిని, వర్ధంతిని జరపాలని, ప్రతి మండల కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాలలో కిష్టన్న చరిత్ర రాయాలని, ముందు తరాలకు తెలంగాణ అమరవీరుల చరిత్ర తెలియజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పెరిక సంఘం కార్యదర్శి, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పూదరి రమేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి ముదిరాజ్, కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్, గంధం లక్ష్మణ్, గంధం సుమన్, గంధం ప్రశాంత్, రాయనవేని సాగర్ ముదిరాజ్, గంధం బాలస్వామి, ఎలుబాక నరేష్, దూలం సురేష్ గౌడ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు సిరి రవి, సలహాదారులు కేదార్ రెడ్డిల సూచన మేరకు వీణవంక మండల ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ ల నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా సంగెం మోహన్, గౌరవ అధ్యక్షులుగా ఏలే కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా బాలసాని దేవరాజ్, విభూది అశోక్, ప్రధాన కార్యదర్శిగా కళ్యాణం రాజు, కోశాధికారిగా గాజుల ప్రవీణ్, ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా పథకంగా కర్రె నాని యాదవ్, సలహాదారులుగా శ్యాం కుమార్, దయాకర్, శ్రావణ్, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

## మాలల సింహ గర్జనకు బయలుదేరిన రాయికల్ మండల నాయకులు

**సూర్య, రాయికల్**



మాలల హక్కుల సంఘం న్యాయమైన హక్కుల సాధన కోసం తలపెట్టిన సింహ గర్జనకు రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నాయకులు తరలి వెళ్లారు.తెలంగాణా లో మాలలు లేరు ఎస్సీ ల 15% రిజర్వేషన్ నుండి 12% మాకే చెందాలని మాదిగలు ప్రచారం చేస్తూ,గత 30 సంవత్సరాలనుండి గ్రామ,మండల స్థాయి నుండి,రాష్ట్ర రాజధాని వరకు మాల కులం లో పుట్టిన వారి అవకాశాలకు, అడ్డుపడుతున్నారని,స్వీపర్ స్థాయి నుండి, కలెక్టర్,మంత్రి స్థాయి వరకు, మండల స్థాయి,జిల్లా స్థాయి లోన్స్ నుండి జాతీయ స్థాయి లోన్స్ వరకు మాలల అవకాశాలకు,అడ్డుపడుతుంటే,ఆఖరికి దేశ సుప్రీం కోర్టులో కూడా తెలంగాణాలో మాలలు దోసుకొంటున్నారు అని నాయకులు విమర్శించారు.తెలంగాణా లో 30 లక్షల మంది మాలలము ఉన్నాము అని చెప్పడానికి డిసెంబర్ 1 నాటి మాలల సింహ గర్జనకు తరలి వెళుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్,కుల సంఘ సభ్యులు మగ్గిడి గంగరాజం,బాలయ్య,ఇంద్రల ఆశయ్య, కారంగులా అజెయ్,రఘు,ప్రేమ,లలిత,పుస్ప, తదితరులు సింహగర్జన కు తరలి వెళ్లారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ

**- అయ్యప్ప దేవాలయంలో దీక్షాదారులకు నిత్యాన్నదానం ప్రారంభం**

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అయ్యప్ప దేవాల యంలో డిసెంబర్ 1 నుండి జనవరి 15 వరకు దీక్షా స్వాము లకు నిత్యాన్నదానాన్ని ప్రారంభిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో ఆలయ ఉపాధ్యక్షులు నిమిష కవి నాగరాజు స్వామి 18వ దీక్ష సందర్భంగా ఆలయంలో అష్టదశ కలశ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ సందర్భంగా ఆలయంలో 70 లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు తన వంతుగా 1,11,116 రూపాయలు విరాళంగా ప్రకటించారు. అలాగే ఆలయ కమిటీ సాంస్కృతిక కార్యదర్శి గిల్లే శ్రీనివాస్ స్వామి 51,116రూపాయలు, ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నమనేని మురళీధర్ రావు 25,100 రూపాయలు కొమ్మతోటి భాస్కర రావు మేస్త్రి 11,111 రూపాయలు, పండిత్ లక్ష్మీనారాయణ 5,116 రూపాయలు విరాళంగా ప్రకటించారు.ఇట్టి విరాళాలను నూతన ప్రహరీ గోడ, సిబ్బందికి,స్వాముల వసతి గృహాల నిర్మాణాలకు వినియోగిస్తామని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి తెలిపారు.ఈ మహా పడిపూజ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి తోటరాజు, కోశాధికారి జుంబర్తి మహేష్,ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్,తులసి కృష్ణ, సహాయ సాంస్కృతిక, ప్రచార కార్యదర్శులు శ్రీరాముల శ్రీనివాస్,కాసు క్రాంతి, గురు స్వాములు దగ్గుల నర్సయ్య, చింత లక్ష్మీనారాయణ, వంగ శ్రీధర్,చలిగంటి వినోద్ కుమార్,ఆరే లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు గడ్డం మధు, మరిపెల్లి రవి గౌడ్,మంచాల రాజలింగం,గాజంగి లక్ష్మీపతి, జక్కుల ప్రసాద్, బెజ్జారపు రాజు,రాజగోపాల్ కార్యవర్గ సభ్యులు కోనేటి వెంకటేశం, గెల్లే గంగాధర్, కల్లూరి సాయికుమార్, వాన్కర్ రాజు, కోరుట్ల రఘువరన్, భక్తులు,స్వాములు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

## - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి.రామకృష్ణారావు

**సూర్య - మానకొండూర్**



విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు అన్నారు.మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్వి నాయకులు కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థులపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నియంత్రణ పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. నాణ్యమైన భోజనం అందిస్తూ నాణ్యమైన విద్యను అందించాల్సిన రేవంత్ రెడ్డి విద్యార్థులపై ఎలాంటి ప్రేమ లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆరోపించారు. వారం రోజులపాటు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పట్ల గురుకుల బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ బడిబాటలో తరగతి గదులు, వంటశాలల పరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం, మరుగుదొడ్లు, విద్యార్థుల ఆరోగ్యం, ఉపాధ్యాయ బృందం తదితర విషయాలపై బిఆర్ఎస్వి బృందం పరిశీలిస్తుందని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి ప్రతి నియోజకవర్గంలో సందర్శించి పై అంశాలను కేటీఆర్ కు నివేదించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో హెల్ప్ లైన్ నెంబర్ 85220-44336 కు సంబంధించిన గోడ పత్రికను అంటించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న ఈ హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలి అని కోరారు.ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు హరిబాబు, జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు అజయ్ కుమార్, దండదండబోయిన శేఖర్,శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

# భీమ్ ఆర్మీ మండల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగ వంతడుపుల హరీష్ నియామకం**

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో భీమ్ ఆర్మీ జిల్లా నాయకులు ఎల్కతుర్తి జితేందర్ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమ్ ఆర్మీ జిల్లా ఇంచార్జ్ ఎల్కతుర్తి గణేష్ హాజరై మండల అధ్యక్షునిగా వంతడుపుల హరీష్ ను ప్రకటిచడం జరిగింది. ఉపాధ్యక్షునిగా సాంబారి సురేష్ కార్యదర్శిగా తాటి పెల్లి చంద్రశేఖర్ లకు నియామక పత్రాలను అందజేశారు. తదుపరి జిల్లా ఇన్చార్జి ఎల్కతుర్తి గణేష్ మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ లా హక్కుల కొరకు పోరాటం చేయాలని రాష్ట్రంలో దళిత బహుజనుల పై జరుగుతున్న దాడుల పై పోరాటం చేయాలని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అదేవిధంగా భీమ్ ఆర్మీ సిద్ధాంతాలను పాటించాలని క్రమశిక్షణమైన కార్యకర్తలను తయారు చేసుకోవాలని చూచించారు అనంతరం నూతనగా ఎన్నికైన మండల అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతు నా ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, స్టేట్ సెక్రటరీ ఎనగందుల అనిల్ జిల్లా నాయకులు ఎలుకతుర్తి జితేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ దళిత బహుజనులకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ, కష్టసుఖాలకు తోడు ఉంటానని, పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల పక్షాన నిలబడుతు పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వంతడుపుల శ్యామ్ ఎనగందుల గిరిధర్, కృష్ణ, ఏనగందుల వరుణ్, బాబు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలి

**- ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు**

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడాలని, క్రీడల ద్వారా క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉండటమే కాకుండా దేశానికి పేరు తేవా లని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 14 ఏళ్ల లోపు బాల బాలికలకు 68వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఘనంగా ముగిసాయి. 29వ తేదీ నుండి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలోని 10 జిల్లాల నుండి 20 హాకీ జట్లు పాల్గొనగా ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఫైనల్లో కరీంనగర్ బాలికల జట్టు, ఆదిలాబాద్ బాలుర జట్టు విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తాను క్రికెట్ క్రీడాకారునిగా క్రీడాకారుల మనస్తత్వం తెలుసని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్క క్రీడాకారులు ఆడి తన నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. క్రీడల కోసం తాను సహకరిస్తానని అన్నారు. ఫైనల్ లో గెలిచిన కరీంనగర్ క్రీడాకారులకు హాకీ స్టిక్కులను అందజేస్తానని అన్నారు. క్రీడాభివృద్ధి కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఈ మైదానాన్ని స్టేడియంగా మార్చాలని ప్రయత్నం చేశాను కానీ పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియం పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. విజేతలతో ఎమ్మెల్యే నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు, హాకీ కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం 1983 - 84 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులను పూలమాలల తో పాటు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి తరగతి గది లోని జ్ఞాపకాలను విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొన్నారు. అంతే కాకుండా వారి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఓరెం నటరాజ్, సుందర్, గెల్లు కొమురయ్య, మాడ రాజిరెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులు మెడ్తుల సమ్మయ్య, పోతుల రాజయ్య, ఓరెం రవీందర్, నసీరుద్దీన్, కుమార స్వామి, గెల్లు మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఉషోదయ పాఠశాలలో 1999 - 2000లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హుజురాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా చదువుకున్నప్పటి వివరాలు, అనుభవాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల వీరస్వామి - సరళ, ఉపాధ్యాయులు గోపాల్, మొగిలయ్య, సదానందం, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్ బాబు, కుమారస్వామి లతో పాటు విద్యార్థులు లిలిన్ చంద్, ప్రకాష్ రెడ్డి, కమలాకర్, సమ్మెట సతీష్, షరీఫ్, కిరణ్, ప్రసాద్, రాజు, శ్రీను, కుమార స్వామి, శ్రీలత, వనిత, స్వరూప, అరుణ, సునీత, మాధవి, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

# స్వయంకృషి నూతన అధ్యక్షులు ఎన్నిక

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ అండ్ పెయింటింగ్ నవాబుపేట (అండర్ సిఐటియు) నవాబుపేట గ్రామ శాఖ తాజా మాజీ అధ్యక్షులు బోయిన వేణు,ఉపాధ్యక్షులు కొడ ముంజ రవి,సుంకే సుధాకర్,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఆదివారం ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా బోయిని సంపత్, ఉపాధ్యక్షులుగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బోయిని వేణు తెలిపారు.అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,సంగం అభివృద్ధికి ఎల్లవేళల కృషి తోడ్పాటునిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సంఘ సభ్యులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.నూతన అధ్యక్షుడు సంపత్ కు సభ్యులందరు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బోయిని సంజీవ్, కాశపాక చిన్న సంపత్,కాశపాక చిన్న సంపత్, కాశపాక శంకర్, బోయిని మహేందర్, బోయినీ అజయ్,అన్న బోయిన ప్రేమ చందర్, బోయిని దేవేందర్, బోయిన్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా నుండి స్వదేశానికి విచ్చేస్తున్న బావమరిది గారికి శుభాకాంక్షలు

**- అనుమల్ల చంద్రమౌళి, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ , ప్రముఖ సామాజిక సేవకులు**

**సూర్య కొత్తపల్లి**



నేడు అమెరికా విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేయుచున్న శ్రీమతి శ్రీ వాసాల అంబికా దేవి రమేష్ బావమరిది గార్లకు స్వాగతం సుస్వాగతం. కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి పర్యటనను దిగ్విజయంగా ముగించి వస్తున్నందున వారికి అభినందనలు తెలిపారు. ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ, సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి అన్నారు. ఆదివారం పుడ్ కమిటీ సభ్యులతో కలిసి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయగా ఆదివారం పుడ్ కమిటీ సభ్యులతో కలిసి విద్యార్థుల భోజన సమయం కంటే ముందు భోజనం చేసి విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ విద్యార్థులు భోజనంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య

**- జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**సూర్య,ఇల్లంతకుంట**



తెలంగాణ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య అని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. ఆదివారం మండలంలోని పోత్తూరు గ్రామంలో కురుమ సంఘం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణలో ఆయన నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య ధైర్య సాహసాలను, పోరాటాలను స్ఫూర్తి గా తీసుకోని, కురుమలు రాజకీయంగా ఎదుగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్,తాజా మాజీ ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్,గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు గుంటి అంజయ్య, కురుమ సంఘ సభ్యులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో-మన వంటగది మన బాధ్యత

**సూర్య సిరిసిల్ల టౌన్**




కాంపిటీ షన్లో పాల్గొన్న మహిళలు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఈ కుకింగ్ కాంపిటీషన్స్ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్లో మన వంటగది మన బాధ్యత అనే అంశంపై వంటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు కామిని వనితలు పాల్గొన్నారు.ఈ సందర్భం గా వారు కుకింగ్ కాంపిటీషన్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం తయారుచేసిన వంటకాలను పరిశీలిస్తూ వారిలో ప్రథమ, ద్వితీయ,తృతీయ విజేతలను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి విజేతలకు బహుమతులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు మహిళలకు కుకింగ్ పై,ఎల్పిజి గ్యాస్ వాడకంలో తీసుకోవలసి న జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని అన్నారు.పూర్వకాలం నుండి భారతదేశంలో మంచి ఆహారం తయారు చేయడం లో స్త్రీల పాత్ర ఎంతో గొప్పదని ఈ క్రమంలో వంట చెరుకును వాడడంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొనేవారని, ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో వంట చెరుకు ద్వారా వంటలు చేస్తున్నారనని సాధ్యమైనంత వరకు అందరూ గ్యాస్ సిలిండర్ నే వాడాలని కోరారు. మహిళల ఆరోగ్య భద్రతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ద్వారా అన్ని గ్రామాల,పట్టణాలలో గ్యాస్ సిలిండర్ల ను అందిస్తున్నారని,ప్రతి ఒక్కరూ ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లను వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్ పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ లత, సిరిసిల్ల పట్టణంలోని వివిధ ఎల్పిజి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు, మహిళలు పాల్గొన్నారు.

## వెలమ కార్తీక మాస వనభోజనం మహోత్సవం

**సూర్య తంగళ్ళపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో అంకిరెడ్డి పల్లె గ్రామంలో కార్తీక మాస వనభోజనం మహోత్సవం, ఉసిరి చెట్టుకు పూజ లు,గోపూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మహిళలు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని చాలా గ్రామాల నుండి పద్మనాయక వెలమ బంధువులు కుటుంబాలతో ఈ వనమోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ వెలమ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని,వనమహోత్సవం అంటే ఐక్యతకు చిహ్నమని,పద్మనాయక సంఘం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.అనంతరం వన మహోత్సవ



కార్యక్రమానికి సహకరించిన అడ్వకేట్ సురభి సత్యనారాయణ రావు దంపతులను అధ్యక్షులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి గుజ్జినేని వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు సురభి దశరథ రావు,చీటీ నర్సింగారావు, ఎరవెల్లి మేఘమాల, కోశాధికారి బొంత వేణుగోపాల్ రావు,సంయుక్త కార్యదర్శులు కడపత్రి అనిల్ కుమార్,నాయిని కిరణ్ కుమార్,జూపల్లి శ్రీలత, ప్రచార కార్యదర్శి అయిల్నేని పాపారావు,కార్యవర్గ సభ్యులు కారంగుల వెంకట్రావు,సురభి ప్రదీప్ రావు,సంకినేని సందీప్ రావు,మట్టపల్లి భూపతి రావు,చీటి గీత,తీగల వెంకటేశ్వరరావు,కలకుంట్ల నాగేశ్వర్ రావు,కలకుంట్ల బాలకిషన్ రావు,జలగం హనుమంతరావు,కాకుల మారి జ్యోతి రాణి, వెలమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రతోనే బిఆర్ఎస్ నాయకుని అరెస్ట్

**- పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ నాయకునిపై కుట్ర పన్ని అరెస్టు చేశారని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆరోపించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులను బెదిరించడానికే తమ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ ను అరెస్టు చేశారని అన్నారు. 2009లోనే అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బొల్లి రామ్మోహన్ ఏర్పాటుచేసిన క్రషర్ కు ఎన్ఓసి ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, స్థానికంగా కాంగ్రెస్ నాయకుల చేతిలో అధికారులు కీలుబొమ్మలుగా మారి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్ని అరెస్టులు చేసిన బిఆర్ఎస్ పార్టీని ఏమీ చేయలేరని, బిఆర్ఎస్ పార్టీ ఒక మహా సముద్రం లాంటిదని ఆయన అన్నారు. బొల్లి రామ్మోహన్ అరెస్టు అక్రమమని న్యాయస్థానాల్లో తేలుతుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిం చారు.అర్ధరాత్రి ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తెల్లవారుజామున సినీ పక్కీలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మాట్ల మధు, తంగళ్ళపల్లి బిఆర్ఎస్ నాయకులు గజబింకర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి చిత్రలేఖన పోటీలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం వేగం పేట ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన చిత్రలేఖన పోటీ లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తిపుతున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలపడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన విజయో త్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ విజయోత్సవాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన తోపాటు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. స్థాయిలో అన్ని పాఠశాలల నుండి దాదాపు 85 మంది పిల్లలు ఈ పోటీల్లో పాల్గొన్నారు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఎంఈఓ దూస రఘుపతి, ఉపాధ్యాయులు పాముల దేవయ్య, గుండెల్లి రవీందర్, శ్రీ శ్రీనివాస్, ఇప్పకాయల ప్రకాష్, సి ఆర్ పి దేవయ్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి కుల సంఘాల సహకారం

**సూర్య ముస్తాబాద్**



గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామములోని వివిధ కుల సంఘాలు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు.మున్నూరు కాపు పటేల్ సంఘం తరపున 60116 రూపా యలు,రజక సంఘం తరపున 40116 రూపాయలు,కుర్మ సంఘం తరపున 30116రూపాయలు ఇవ్వడం జరిగింది.ఆలయ నిర్మాణానికి ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ కోరుతోంది.



## ఆర్జీ-3 లో 5.62 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**- జీఎం సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నవంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.62 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 43.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 40.25 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓసీపీ-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.54 లక్షల టన్నులు అనగా 78 శాతం, ఓసీపీ-2 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.08 లక్షల టన్నులు అనగా 128 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## టీడీపీకి పూర్వ వైభవం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు & ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2024-2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిరిసిల్ల నియోజకవర్గం వీర్నపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆనాడు1982 లో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రజలకు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఎన్నో పథకాలను అందించి అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.ఆవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు సిరిసిల్ల నియోజకవర్గంలో మరియు వీర్నపెల్లి మండలంలో అత్యధిక సభ్యత్వాలను చేపించి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల మాజీ అధ్యక్షుడు పెద్దనపెల్లి రాములు,ఎల్లారెడ్డిపేట మండల మాజీ అధ్యక్షుడు చేట్కూరి నారాయణ గౌడ్,జిల్లా నాయకులు మాలోత్ సూర్యనాయక్, అబ్బనవేణి ఆశయ్య, గొల్లపెల్లి రాజాం,గొల్లపల్లి,లక్ష్మీ, గొల్లపల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో, కరాటే విద్యార్థులకు ఏఎస్పీ ప్రశంస

**సూర్య వేములవాడ**



కరాటే, తైక్వాండో మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యం లో వివిధ పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు తైక్వాండో కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించగా, సుమారు 70 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, పలు రకాల బెల్ట్స్ సాధించారు. ఈ సందర్భంగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి విజేతలకు ఆదివారం బెల్టులు, సర్టిఫికెట్లతో పాటు ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపు పొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ కరాటే, తైక్వాండో నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారని అన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకో వడానికి తైక్వాండో, కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. అలాగే తైక్వాండో, కరాటే కు ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులను అభినం దించారు. పిల్లలకి తైక్వాండో,కరాటే శిక్షణ ఇప్పిస్తున్న వివిధ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలకు అభినందించారు. తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ లో వివిధ బెల్టు సాధించిన విద్యార్థులకు తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్పెక్టర్లు కనికరపు రాజశేఖర్, అర్జున్ సింగ్ పాల్గొన్నారు.